విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు,ఆదివారం 31, మార్చి 2024

## ప్రశాంత ఎన్నికల నిర్వహణనకు సహరించాలి

**విశాలాంధ్ర-ఆళ్లగడ్డ :** రానున్న సార్వత్రిక ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరి సహకారం అవసరమని ఆళ్లగడ్డ నియోజకవర్గం ఎన్నికల అధికారి మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని శ్రీరామ కళ్యాణమండపంలో శనివారం రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో నిర్వహించాల్సిన విధులు బాధ్యతలు పట్ల అధికారులు వ్యవహరించాల్సిన పనితీరుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలో ఎన్నికల్లో పాల్గొనే అధికారులకు ఈవీఎం మిషన్లు, ఎన్నికల నియమావళిపై, వారికి కేటాయించిన విధులపై అవగాహన కల్పించారు. అలాగే మాక్ పోలింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో గట్టి నిఘావేసి ఉంచాలన్నారు. శాంతి భద్రతల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి సంఘటనలకు తావు లేకుండాముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.కార్యక్రమంలో తహసీల్దార్ నజీర్ అహ్మద్, ఎంపీడీవో వెంకటరమణారెడ్డి, కమిషనర్ రమేష్‌బాబు, ఎన్నికల డీటీ చంద్రశేఖరయ్య, సీఐలు,ఎస్సైలు, సెక్టోరల్ అధికారులు, ఆయా మండలాల ఎంపీడీవోలు, తహసీల్దార్లు, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు రామిరెడ్డి సాయం

**విశాలాంధ్ర-నందికొట్కూరు:**పట్టణంలోని శ్రీరామ-శ్రీకృష్ణ థియేటర్స్ యజమాని రామిరెడ్డి శనివారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల నూతన సెమినార్ భవనానికి విద్యార్థులు చదువు కోవడానికి మరియు పరీక్షలు రాయడానికి సహాయ పడే విధంగా 100 కుర్చీలు సమ కూర్చి విద్యార్థులకు సాయంచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చక్కగా చదువుకొని ఉత్తమ పౌరులుగా, విద్యావంతులుగా తీర్చిదిద్దబడాలని దానికి తన వంతు సహాయం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.ఆర్.సునీత రామ్‌రెడ్డి గొప్ప ఔదార్యగుణానికి కృతజ్ఞత తెలుపుతూ ఇలాంటి మంచి మనసున్న దాతలతో పేద విద్యార్థులు జీవితంలో అభివృద్ధి చెందగలరన్నారు.కళాశాల లైబ్రేరియన్ పి.రవి, తెలుగు శాఖ అధ్యాపకులు డాక్టర్ ఎం అన్వర్ హుస్సేన్ మొదలైన అధ్యాపక బృందం రామిరెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు కళాశాల అధ్యాపకుల తరపున, విద్యార్థుల తరపున తెలిపారు.

## వాహనాలు సీజ్

**విశాలాంధ్ర- ఉయ్యాలవాడ:** ఎన్నికల ప్రవర్తన నియమావళిలో భాగంగా కోడ్ ఉల్లంఘనకు పాల్పడడంతో రెండు వాహనాలు సీజ్ చేసినట్లు ఎస్సై రామాంజనేయులు రెడ్డి తెలిపారు. శనివారం ఎస్సై తెలిపిన వివరాల మేరకు ఫ్లయింగ్ స్క్వాడ్‌వన్ బృందం మండలంలోని మాయలూరు సమీపంలో రైల్వేబ్రిడ్జి వద్ద వాహనాల తనిఖీ చేపట్టారన్నారు. సంజామల మండలం ఆకుమల్లకు చెందిన పాదం సాల్మన్ ద్విచక్రవాహనంపై జగన్ బొమ్మతో కూడిన సిద్ధం స్టిక్కర్ కలిగి ఉండడంతో, అలాగే కోవెలకుంట్ల పట్టణానికి చెందిన చుక్క పృథ్వీరాజ్ ద్విచక్రవాహనం జనసేన స్టిక్కర్ కలిగి ఉండడంతో రెండు వాహనాలను సీజ్ చేసి ఫ్లయింగ్ స్క్వాడ్ డిప్యూటీ తహసీల్దార్ షేక్ మహబూబ్‌బాష, కానిస్టేబుల్ ఉదయ్ కుమారులు ఉయ్యాలవాడ పోలీస్ స్టేషన్లో అప్పగించినట్లు హెడ్ కానిస్టేబుల్ రఫీ పేర్కొన్నారు.

## అధికారులు ఎన్నికల నియమాలు పాటించాలి




**విశాలాంధ్ర-డోన్‌రూరల్ :** ఎన్నికల నియావళిని అధికారులు తప్పకుండా పాటించాలని ఆర్డీవో మహేశ్వరరెడ్డి అన్నారు. స్థానిక షాదీఖనాలో మహేశ్వర రెడ్డి మాట్లాడుతు పార్లమెంట్ అసెంబ్లీలో ఎన్నికలకు నియమింపబడిన ప్రిసైడింగ్-అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణా కార్యక్రమాలలో భాగంగా పలు అంశాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వము తెలిపిన సూచనలు అధికారులు తప్పక పాటించాలని కోరారు. ఎన్నికల నియమావళిని అధికారులు తప్పకుండా పాటించాలని తెలిపారు.కార్యక్రమంలో కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్ లకు సంబంధించి ఆయా అధికారులకు తగు సూచనలను చేశారు.డోన్, బేతంచర్ల, ప్యాపిలి,తహసీల్దార్లు మాధవకృష్ణరెడ్డి, అర్ జీవన్, చంద్రశేఖర్, ప్రతాప్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శికి ఘనంగా సన్మానం

**విశాలాంధ్ర- ఉయ్యాలవాడ:** మండలంలోని పెద్దయమ్మనూరు పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న నూర్‌భాష పదవి విరమణ సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఆయనను ఘనంగా సన్మానించారు. ఈవోపీఆర్డి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నూర్‌భాష దంపతులను పరిపాలన అధికారి పార్థసారథి, సంజామల ఎంపీడీవో నాగకుమార్, ఈవోపీఆర్డీ పాపారాయుడు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు, వీఆర్వోలు హాజరై నూర్‌బాషను ఘనంగా సత్కరించి సన్మానించారు. విధినిర్వహణలో ఈయన చేసిన సేవలను తోటి ఉద్యోగులు కొనియాడారు.

## వైసీపీకి ఓటు అడిగే అర్హత లేదు

### టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమా అఖిలప్రియ



**విశాలాంధ్ర -చాగలమర్రి :** వైసీపీ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన అంశాలన్నీ పూర్తి చేసిన తర్వాతే ఓటు అడుగుతానని చెప్పిన జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి ఓటు అడిగే అర్హత లేదని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాజీ మంత్రి భూమా అఖిలప్రియ విమర్శించారు. శనివారం స్థానిక న్యూ బిల్డింగ్స్ కాలనీలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర టీడిపి మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు ఎంఎస్ అన్సర్‌భాష, నాలుగో ఎంపీటీసీ యూనిట్ ఇంచార్జ్ జెట్టి నాగరాజుల ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు గజమాలలతో ఆమెకు ఘన స్వాగతం పలికారు. అనంతరం మాజీ మంత్రి కాలనీలో ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. మాజీ మంత్రి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అన్నిసభల్లో అబద్ధాలు చెప్పుకుంటూ పబ్బం గడుపుకుంటున్నారని ఎద్దేవా చేశారు. నాడు ప్రజాసంకల్పయాత్రలో ప్రభుత్వం అధికారంలోకి రాగానే దశలవారీగా మద్య నిషేధం చేస్తానని హామీ ఇచ్చి మాట తప్పారని గుర్తు చేశారు. జగన్ నైజం మాట తప్పడం మడమ తిప్పడం తప్ప మరొకటి కాదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా యువత జగన్ అధికారంలోకి వస్తే పరిశ్రమలు వస్తాయి,ఉద్యోగాలు వస్తాయని ఆశపడ్డ వారికి జగన్మోహన్ రెడ్డి మాత్రం గంజాయి రాష్ట్రంగా చూపారన్నారు. చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు పూర్తిగా ప్రజల్లోకి వెళ్లాయన్నారు. రాబోవు ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమన్నారు. సూపర్ సిక్స్ పథకాల అమలుతో అనేక సంక్షేమ పథకాలు నిరుపేద ప్రజలకు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు ఎంఎస్ అన్సర్ భాష, జిల్లా మైనార్టీ నాయకులు కొలిమి హుస్సేన్ వల్లి ,ఎన్ఎండి రఫీద్దీన్, టీడిపి నాయకులు కొలిమి మాబు షరీఫ్, ఆలంసా గారి మౌలాలి, జెట్టి నాగరాజు క్లస్టర్ ఇంచార్జ్ ముల్లా అజీముద్దీన్, పట్టణ ఉపాధ్యక్షుడు ముళ్ళ షాబూల్, గఫార్ ,నూర్ భాషా , ఆకుల ఇర్షాద్,హనీఫ్, ఖలీల్, సల్లా నాగరాజు,నాగూర్, కెఆర్ కె.రవి జెట్టి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయంలో పూజలు, హెూమాలు

**విశాలాంధ్ర-నంద్యాల :** నంద్యాల సుంకులమ్మ వీధిలోని శ్రీ సుంకులా పరమేశ్వరి దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీ సుంకుల పరమేశ్వరి దేవాలయానికి అనుబంధంగా నిర్మించిన నూతన పూజ మండప భవనంలో శని ఆదివారాల్లో పూజలు, హెూమాలు నిర్వహించడానికి శనివారం ఉదయం అంకురార్పణ చేశారు.గణపతి పూజ, పుణ్యాహవచనం, కలశ స్థాపన, శివునికి అభిషేకం, గణపతి హెూమం, లక్ష్మీ గణపతి హెూమం, వాస్తు హెూమం, రక్ష యజ్ఞ హెూమం, నవగ్రహ హెూమం ఈరెండు రోజుల్లో పురోహితుల బృందం నిర్వహిస్తారని ఆలయ కమిటీ చైర్మన్ డాక్టర్ గుర్రాల రవికృష్ణ, కార్యదర్శి చిమ్మా నాగన్న, ఉపాధ్యక్షులు ఎచ్చెర్ల నరసింహారావు తెలిపారు.

## తాగునీటి సమస్యల పరిష్కారానికి ఫిర్యాదుల విభాగం ఏర్పాటు

**విశాలాంధ్ర-నంద్యాల:** వేసవికాలంలో తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్‌ను జిల్లా కలెక్టర్ డా.కె. శ్రీనివాసులు ఆదేశించారు. తాగునీటి సమస్యల పరిష్కారానికి ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ కార్యాలయంలో ఫిర్యాదులు విభాగం ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లాలో ఎక్కడ తాగునీటి సమస్య ఏర్పడితే 08514-244424కు ఫోన్‌చేసిన వెంటనే సంబంధిత అధికారులతో తనిఖీలు చేయించి తాగునీటి సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. గ్రామీణ నీటిసరఫరా విభాగపు అధికారులు తాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్న గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి తాగునీటి పథకాలను పరిశీలించి ఎక్కడైనా మరమ్మత్తులు ఉంటే చేపట్టాలని ఆదేశించారు. పైపులైన్ల లీకేజీలు, బోర్ల మరమ్మత్తులుంటే వెంటనే పూర్తి చేయాలన్నారు. రానున్న 3 నెలలు ఇబ్బందులు తలెత్తకుండా తాగునీటిని ప్రజలకు సరఫరా చేసేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. సిపిడబ్ల్యూఎస్ స్కీములన్నీ సక్రమంగా పని చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

## టీఎంసీ మిల్లులో వస్త్రసామాగ్రి సీజ్

**విశాలాంధ్ర-ఆళ్లగడ్డ :** ఆళ్లగడ్డ పట్టణంలోని టీఎంసీ మిల్లు లో కమిషనర్ రమేష్ బాబు, ఎస్సై షేక్ నగీన అందిన సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించారు. స్థానిక టీఎంసీ గోడౌన్ లోని ఒక వస్త్ర దుకాణంలో సోదాలు చేశారు. ఈ సోదాల్లో చీరలు, తదితర వస్త్ర సామాగ్రికి బిల్లులు లేకపోవడంతో సీజ్ చేయడం జరిగింది. బిల్లులు చూపించి విడుదల చేయించుకోవాలని యజమానికి వారు సూచించారు.

## ఈవియంల స్ట్రాంగ్‌రూమ్ తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

### విజిటర్స్ రిజిస్టర్‌లో సంతకం చేసిన జిల్లా ఎన్నికల అధికారి

**విశాలాంధ్ర - నంద్యాల:** భారత ఎన్నికల సంఘం సూచించిన ఆదేశాల మేరకు ఈవీఎంలు భద్రపరిచిన గోడౌన్‌ను తనిఖీ చేసి భద్రత ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా.కె శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం టెక్కె మార్కెట్ యార్డు గోడౌన్లో భద్రవరచిన ఈవీఎంలను రాజకీయ పార్టీల ప్రతినిధులసమక్షంలో జిల్లాకలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు మాట్లాడుతూ ఈవీఎంలు భద్రపరిచిన గోడౌన్ వద్ద 24/7 నిరంతర పటిష్ట నిఘా ఉండేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఆరు నియోజక వర్గాలకు చెందిన పార్లమెంటు, అసెంబ్లీ నియోజక వర్గాల వారీగా ఈవిఎం అనుబంధ యూనిట్స్ విషయంలో తీసుకున్న భద్రతాపరమైన అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. తదుపరి అక్కడ ఉన్న ఈవీఎం గోడౌన్ సందర్శన రిజిస్టర్‌లో కలెక్టర్ సంతకం చేస్తూ నిఘా నిరంతరాయంగా ఉండాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు,కాంగ్రెస్ పార్టీ నాయకులు సయ్యద్ రియాజ్ బాష, టీడీపీనాయకులు శివరామిరెడ్డి, వైసీపీ అనిల్ అమృత రాజు, సీపీఎం ప్రతి నిధి పూలనరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

## కారు-ఆటో ఢీ కూలీ మృతి

**విశాలాంధ్ర- ఉయ్యాలవాడ:** ఆళ్లగడ్డ ఆర్. పాంపల్లె పంచాయతీ రాజ్ రహదారిలో లక్ష్మీ నరసింహస్వామి ఆలయం సమీపంలో ఆటో, కారు ఢీ కొన్న ఘటనలో ఇద్దరు వ్యవసాయ కూలీలకు గాయాలైన సంఘటన శనివారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు రుద్రవరం మండలం టి.లింగందిన్నె గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీలు ఉయ్యాలవాడ మండలం లోని గోవిందపల్లె గ్రామ సమీపంలో ఒక రైతుకు చెందిన మిరపపంటలో కోతలు కోసేందుకు ఆటోలో 15 మంది కూలీలు వచ్చారు. పనులు ముగించుకుని తిరిగి మధ్యాహ్నం స్వగ్రామానికి వెళ్తుండగా ఇదేరహదారిలో వెళుతూ కొలిమిగుండ్లకు చెందిన కారును ఆటో ఢీ కొంది. దీంతో ఆటోలో వెళుతున్న కూలీలు రమణమ్మ, పుల్లమ్మలకు తీవ్రరక్త గాయాలయ్యాయి. ఆర్.పాంపల్లె వాసులు108కి సమాచారమివ్వగా దొర్నిపాడుకు చెం దిన 108 వాహనం హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకొని పైలట్ జీవన్ క్షతగాత్రులకు ప్రథమ చికిత్సలు చేసి మెరుగైన వైద్య సేవల కోసం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.చికిత్స పొందుతూ రమణమ్మ మృతి చెందింది.

## నంద్యాల వాసులకు మీరేంచేశారో చెప్పండి- మాపై ఆరోపణలు చేయడం కాదు

**విశాలాంధ్ర - నంద్యాల:** నంద్యాల ప్రజలకు అభివృద్ధి చేస్తున్నాం.. కాబట్టే ప్రజలు మమ్మల్ని ఆశీర్వాదిస్తున్నారని, మీరు అధికారంలో ఉండగా ప్రజలకు ఏమి చేశారో చెప్పాలని ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి తెలుగుదేశం అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ ను నిలదీశారు. శనివారం తన నివాసంలో శిల్పా రవి విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి ఫరూక్ చేసిన విమర్శలను తిప్పికొట్టారు. 42 డిగ్రీల ఉష్ణోగ్రతలున్నప్పటికీ నంద్యాలలో జరిగిన మేమంతా సిద్ధం జగన్‌సభకు ప్రజలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలి వస్తే ఓర్వలేని టీడీపి నాయకులు, ఎల్లో మీడియా అట్టర్ ఫ్లాఫ్ అని చెప్పడం విడ్డురంగా ఉందన్నారు. మార్ఫింగ్ చేశారని జిమ్మిక్కులు చేసి జనాలను చూపించారాని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. జిమ్మిక్కులు చేయడం చంద్రబాబుకు, ఎల్లో నాయకులకు అలవాటన్నారు. గత సెప్టెంబర్ లో రాజ్ థియేటర్ వద్ద జనాలే లేరని, కనీసం 3,000 మందిని రప్పించుకోలేకపోయారని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేసిన పనులను చూసే ప్రజలు తరలి వస్తున్నారని, రోడ్డు షోలకు జననీరాజనం పడుతున్నారన్నారు. జగన్మోహన్ రెడ్డి చరిత్రలో నిలబడి పోయే నాయకుడన్నారు. ఫరూక్ నంద్యాల ప్రజలకు ఏమి స్థలాలు ఇచ్చారో చెప్పాలని శిల్ప రవి నిలదీశారు. రోడ్డు వెడల్పు కార్యక్రమంలో రాజ్ థియేటర్ కు నష్టపోయామని కోటి 42 లక్షల నష్ట పరిహారం తీసుకోలేదా అని ప్రశ్నించారు. డబ్బులు తీసుకుని మేము ఫ్రీగా ఇచ్చామని ప్రజలను మో సం చేయడమే అన్నారు. జగన్ సీఎం అయ్యాక నంద్యాల ను జిల్లాగా మార్చడంతో పాటు, జిల్లా కేంద్రంలో మెడికల్ కళాశాల ఏర్పాటు, ఆసుపత్రి అభివృద్ధి, నంద్యాల పట్టణంలో అర్బన్ హెల్త్ సెంటర్ల ఏర్పాటు, రైతు భరోసా కేంద్రాల ఏర్పాటు పట్టణ ప్రజలకు ఇళ్ల స్థలాలు, పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నేనే నిర్మించాలని గొప్పలు చెప్పుకుంటున్నారని, మీరు అధికారంలో ఉండగా నంద్యాల ప్రజలు నీటి కష్టాలు పడ్డారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ఆ సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు వైఎస్ఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు శిల్ప మోహన్ రెడ్డి ఎమ్మెల్యే హయంలో నిర్మాణం చేశారన్నారు. మీ హయాంలోనే యువతకు ఉపాధి అవకాశాలు లేక పోవడంతో పాటు నూలు మిల్లు, చక్కర ప్యాక్టరీలు మూతపడలేదా అన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్ఆర్పిపి బంపర్ మెజార్టీతో గెలవబోతుందని, అలాగే నంద్యాల పట్టణంలో కూడా మళ్లీ శిల్ప కుటుంబాన్ని గెలిపించడం కోసం, ఆశీర్వదించడం కోసం ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు.

## సీఏఏపై వైసీపీ వారు చెప్పే అబద్ధాల మాటలు నమ్మవద్దు- మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి

**విశాలాంధ్ర-నందికొట్కూరు:** సీఏఏ చట్టంతో రాష్ట్రంలో ఉన్న ముస్లింలకు నష్టం కలుగుతుందని,దేశం విడిచి వెళ్లాల్సి వస్తుందని ఎలక్షన్ల ముందర వైసీపీ నాయకులు ప్రార్థన మసీదుల వద్దకు వెళ్లి దుష్ప్రచారం చేస్తున్నారని వారి మాటలు నమ్మవద్దని సీఏఏ వలన ముస్లింలకు ఎలాంటి హానికరం ఉండదని మాజీఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. శనివారం నందికొట్కూరు పట్టణంలోని తన స్వగృహం నందు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో రాష్ట్రంలో ఉన్నటువంటి ముస్లిం మైనార్టీల మద్దతు కూడగట్టుకునేందుకు వైసీపీ నాయకులు దేనికైనా తెగిస్తున్నారని, అసలు సీఏఏ కు పార్లమెంటు, రాజ్యసభలో ఓటు వేసి చట్టాన్ని తెచ్చింది వైసీపీ వారే కాదా దీనికి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ఇన్ని కోట్ల జనాభా ఉన్న భారతదేశంలో రాజ్యాంగపరంగా హక్కులు ఉన్నందున హిందూ, ముస్లిం, క్రిస్టియన్స్ ఎవరి పరంగా వారు సంతోషంగా ఉన్నారన్నారు. భారతదేశంలో ముస్లిములు ఉన్నత చదువులు చదివి వారి చదువులకు అనుగుణంగా పెద్దపెద్ద హెూదాలలో సాఫ్ట్వేర్, కలెక్టర్లు, సినిమా ఇండస్ట్రీ, క్రికెట్ దిగ్గజాలుగా గొప్ప గొప్ప హెూదాలలో ఉన్నారన్నారు. సీఏఏ అంటే పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్ వారు భారతదేశానికి బతకడానికి వచ్చే వారికి ఇక్కడ సిటిజెన్షిప్ ఇచ్చేదే సీఏఏ అన్నారు.

మన భారతదేశంలో పుట్టిన వారికి ఇది సంబంధం కాదని, ఇక్కడ ఉన్న ముస్లిం మైనార్టీలు భయపడాల్సిన అవసరం లేదని ఇది తెలుసుకోకుండా వైసిపి నాయకులు రాజకీయాల కోసం మసీదులకు వెళ్లి దుష్ప్రచారం చేయడం సిగ్గుచేటుగా ఉందన్నారు. వారి మాటలు ముస్లిం మైనార్టీ వాళ్ళు ఎవరు నమ్మవద్దని రాష్ట్రంలో టిడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉన్నంతవరకు మీ మీద ఈగ కూడా వాల్లదాన్నారు. ఈ వైసీపీ 420 వాళ్ల మాటలు నమ్మవద్దని మీకు అండగా మేముంటామనీ తెలియజేశారు.

## పార్టీ కోసం కష్ట పడిన కార్యకర్తకు అన్యాయం జరగదు

**విశాలాంధ్ర - డోన్:** పార్టీ కోసం కష్ట పడిన కార్యకర్తకు అన్యాయం జరగదని తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కోట్ల, ధర్మారం సుబ్బారెడ్డిల సంయుక్త భరోసా ఇచ్చారు. ధర్మవరం సుబ్బారెడ్డి మా కుటుంబ సభ్యుడని,సమిష్టిగా పని చేసి టీడీపీ జెండా ఎగర వేస్తామని,కోట్ల సూర్య ప్రకాష్‌రెడ్డి అన్నారు.నా వెంట నడిచిన వారికి రుణపడి ఉంటానని,కోట్ల కుటుంబంతోనే రాజకీయ ఓనమాలు నేర్చుకున్నని ధర్మవరం స్పష్టం చేశారు. కోట్లను భారీ మెజార్టీతో గెలిపించుకుని, మంత్రి బుగ్గన ఓడించాలని ధర్మారం సుబ్బారెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని స్థానిక ఎన్టీఆర్ విగ్రహం దగ్గర ధర్మారం సుబ్బారెడ్డి నేతృత్వంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి టీడీపీ శ్రేణుల ఆత్మీయ కలయిక కార్యక్రమానికి తెలుగు తమ్ముళ్లు వేలాదిగా తరలి వచ్చారు.ఈ కార్యక్రమానికి డోన్ టీడీపీ అభ్యర్థి కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి, నంద్యాల ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి, బనగానపల్లె ఎమ్మెల్యే అభ్యర్థి బీసీ జనార్ధన్‌రెడ్డి, నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా టీడీపీ అభ్యర్థి కోట్ల మాట్లాడుతూ అందరం సమష్టిగా పనిచేసి డోన్‌లో టీడీపీ జెండా ఎగర వేద్దామని పిలుపునిచ్చారు. అధికారంలోకి రాగానే డోన్ ను నంద్యాల జిల్లా నుంచి కర్నూలు జిల్లాలోకి మార్పు చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ధర్మారం సుబ్బారెడ్డి మాట్లాడుతూ గత మూడేళ్లుగా నావెంట నడిచి పార్టీ బలోపేతానికి కృషి చేసిన వారందరికీ రుణపడి ఉంటానని స్ప ష్టం చేశారు.కోట్లను, నంద్యాల ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరిని కూడా గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. బనగానపల్లె ఎమ్మెల్యే అభ్యర్థిబీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని కొన్ని రాజకీయ సమీకరణల కారణంగా కోట్లపోటీ చేయవలసి వచ్చిందని, పార్టీ కోసం ఎంతగానో కష్టపడ్డ ధర్మారం సుబ్బారెడ్డికి టీడీపీ అధికారంలోకి వచ్చాక సముచిత స్థానం కల్పిస్తామన్న చంద్రబాబు సందేశాన్ని సభలో తెలిపారు. కార్యక్రమంలో యువ నేత కోట్ల రాఘవేంద్రరెడ్డి, ధర్మారం గౌతమ్‌రెడ్డి, ధర్మారం భరత్‌రెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గంధం శ్రీనివాసులు, పట్టణ అధ్యక్షులు సీఎం శ్రీనివాసులు, నంద్యాల జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు లోకేష్‌గౌడ్, చక్రపాణిగౌడ్,ఆలంకొండ మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

## పరోక్ష విమర్శ-మాజీ ఎమ్మెల్యే బీసీ

బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి తీవ స్థాయిలో విమర్శలు గుప్పించారు. డోన్ టీడీపీ అభ్యర్థి ఇన్చార్జిగా ధర్మారం సుబ్బారెడ్డిని, చంద్రబాబు నాయుడు ప్రకటించడంతో... డోన్ నుంచి కొంతమంది చిల్లర వెధవలు... వైసిపీ కోవర్టులు... అధికార పార్టీ నుంచి కమిషన్ తీసుకొని నాపై ఎన్నో విమర్శలు చేశారన్నారు. నా దగ్గర ఆధారాలున్నాయన్నారు.నాకు డోన్ లో ఏమి పని అని ఫంక్షన్ లు పెట్టి విమర్శ చేశారన్నారు.నన్ను అమ్ముడు పోయవని అన్నారని, నన్ను కొనే మొగోడు ఎవడు వాడు అని ప్రశ్నించారు. అధికార పార్టీకి బయపడి పోయిన వాళ్ళు కూడా నన్ను విమర్శిస్తారా అని మండిపడ్డారు.డోన్ లో టీడీపీ నిర్జీవంగా వున్నపుడు అక్కడ పరిస్థితిని చూడాలని చంద్రబాబు సూచన మేరకు కోట్ల, కే ఈ కుటుంబాలను కలవడం జరిగిందన్నారు. అయితే ఇరువురు కుటుంబాలు వద్దన్నప్పుడు ధర్మవరం సుబ్బారెడ్డిని ఇంచార్జిగా చంద్రబాబు నియమించడంజరిగిందన్నారు.ఇంచార్జి నియమించిన తర్వాత సుబ్బారెడ్డి టీడీపీని ఎంతో బలోపేతం చేసాడన్నారు. అయితే అనివార్య కారణాల వల్ల అభ్యర్థిని మార్చడం జరిగిందన్నారు. అధికారం వచ్చిన తర్వాత సుబ్బారెడ్డికి ప్రోటోకాల్ ఉంటుందని మాతో సమానంగా కూర్చుని అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారు సుబ్బారెడ్డి నమ్ముకుని పార్టీ కోసం కష్టపడిన వారికి తగిన గుర్తింపు ఉంటుందని వెల్లడించారు.

## సంక్షేమాభివృద్ధికే ఓటు వేయండి - కాటసాని

**విశాలాంధ్ర-పాణ్యం :** త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో సంక్షేమం, అభివృద్ధి చూసి ప్రజలందరూ ఓటు వేసి అత్యధిక మెజార్టీతోఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డిని గెలిపించాలని ఆయన సతీమణి కాటసాని ఉమామహేశ్వరమ్మ కోరారు. మండల పరిధిలోని గగ్గుటూరు, ఎస్. కొత్తూరు గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచుతూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరడం జరిగింది.ముందుగా కాటసాని ఉమామహేశ్వరమ్మకు ఆయా గ్రామాల్లో పెద్దఎత్తున మహిళలు స్వాగతం పలికారు. కొత్తూరులో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి కాటసాని ఉమామహేశ్వరమ్మ పంచామృతాభిషేకం, పలు విశేష పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా కాటసాని ఉమా మహేశ్వరమ్మ మాట్లాడుతూ నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో ఎమ్మెల్యే కాటసాని వలుఅభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి సచివాలయం,వాలంటీర్ల వ్యవస్థతో ఇంటింటికి సంక్షేమ పథకాలు అందించారన్నారు. కార్యక్రమంలో జెడ్పిటిసి సరళమ్మ,ఎంపీపీ హుస్సేన్‌బి, వైస్ఎంపీపీ పార్వతమ్మ, గగ్గుటూరు సర్పంచు సద్దల పద్మావతమ్మ, సద్దల చంద్రశేఖర్ రెడ్డి,శ్రీనివాస రెడ్డి,సుధాకర్ రెడ్డి, కొత్తూరు సర్పంచు బీరం రాజేశ్వరమ్మ,వీరయ్యస్వామి,నారాయణస్వామి,కృష్ణారెడ్డి,సూర్యనారాయణరెడ్డి, కృష్ణారెడ్డి,చందమామ బాబు తదితరులు పాల్గొన్నారు.

## గండ్లేరు జలాశయ నీటి వాటా పెంచండి

### రాయలసీమకు సాగునీటిని న్యాయబద్ధంగా ఇవ్వడానికి చర్యలు తీసుకోండి

### సీఎం వైయస్ జగన్‌ను కలిసిన డా.సురేంద్ర దంపతులు

**విశాలాంధ్ర-ఆళ్లగడ్డ:** బస్సు యాత్ర ద్వారాఈనెల 28న ఆళ్లగడ్డకు వచ్చిన సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డిని డా.శీలం సురేంద్రనాథ్‌రెడ్డి, కౌన్సిలర్ డా.సుధామణి దంపతులు కలిశారు. ఈసందర్భంగా ముఖ్య మంత్రికి ఆళ్లగడ్డ అభివృద్ధికి సంబంధించి వినతి పత్రాన్ని సమర్పించారు. ఆళ్లగడ్డ పట్టణానికి మరియు నియోజకవర్గానికి శాశ్వత త్రాగునీటి పరిష్కారం కింద గండ్లేరు రిజర్వాయర్ కెపాసిటీ పెంచాలని లేదా సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ఇవ్వాలన్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గానికి ఇండస్ట్రియల్ ఏరియా కింద భూమి నిఇచ్చి ఆళ్లగడ్డ అభివృద్ధికి తోడ్పడాలన్నారు.రాయలసీమకు సాగునీరు న్యాయబద్ధంగా ఇవ్వడానికి సిద్దేశ్వరం అలుగునిర్మాణం, గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మాణం, తుంగభద్ర సమాంతర కాలువ నిర్మాణం చేపట్టి ఇప్పటికే నిర్మాణంలోని రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని తొందరగా పూర్తి చేయాలన్నారు. మనందరి సమస్య అయిన గ్లోబల్ వార్మింగ్ తద్వారా వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనే కార్యక్రమంలో భాగంగా ప్రతి ఎకరా పొలంలో రైతు స్వయంగా చెట్లు పెంచేలా తద్వారా జరిగే పంట తాత్కాలిక నష్టానికి ఐదేళ్ల పాటు నగదు ప్రోత్సాహకం ఇవ్వాలని ముఖ్యమంత్రిని కోరడం జరిగిందని వారు తెలిపారు.

## ఎమ్మెల్యే అభ్యర్థి బీసీ సుడిగాలి పర్యటన

**విశాలాంధ్ర - కొలిమిగుండ్ల :** మండలంలోని ఆయా గ్రామల్లో జరిగిన వివాహ,నూతన గృహప్రవేశ కార్యక్రమాలకు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీసీ.జనార్ధన్‌రెడ్డి శనివారం పాల్గొన్నారు.కోటపాడులో మూల శివారెడ్డి నూతన గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొని,అనంతరం మండల కేంద్రంలోని సాయిసదానంద్‌లో జరిగిన నాగవేణి, కంబగిరి వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను బీసీ ఆశీర్వదించారు.బీసీవెంట మండల కో-ఆర్డినేటర్ శివరామిరెడ్డి, టీడీపీ యువ నేత హుస్సేన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## మాజీ సింగిల్ విండో ఛైర్మన్ టీడీపీలో చేరిక

**విశాలాంధ్ర-వెలుగోడు :** తెలుగుదేశం పార్టీలోకి చేరికల పరంపర కొనసాగుతుంది.వెలుగోడు పట్టణం మాజీ సింగిల్ విండో ఛైర్మన్, సీనియర్ వైసీపీ నాయకుడు మండ్ల శివ శంకరరెడ్డి శ్రీశైలం నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి బుడ్డా రాజశేఖరరెడ్డి సమక్షంలో శనివారం టీడీపీలో చేరారు. ఆయనతో పాటు ప్రవీణ్ కుమార్‌రెడ్డి, రఘుస్వామిరెడ్డి, మెదరి నాగన్న, వల్లంరాజు సుమారు 80 కుటుంబాలు పార్టీలో చేరారు.వీరికి ఎమ్మెల్యే అభ్యర్థి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.పార్టీ కార్యాలయం వద్ద చెంచు గిరిజన మహిళలు భీరమ్మ,నాగసురమ్మ ఆధ్వర్యంలో సుమారు 20కుటుంబాలు టీడీపీలో చేరారు. తను రాజకీయ జీవితం ప్రారంభించినప్పటి నుంచి కాంగ్రెస్, వైసీపీలో ఉన్నానని, శిల్పా చక్రపాణిరెడ్డి నియంతృత్వ పోకడలు నచ్చక పోవడంతో బీసీతోనే అభివృద్ధి సాధ్యమని, వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందన్నారు. టీడీపీలో చేరామన్నారు. బుడ్డాను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మాజీ ఎంపీపీ ఎల్లాలకృష్ణుడు, మాజీ సర్పంచు కలాం, శేషిరెడ్డి, డా.జాకీర్, రామానాయుడు, నాగశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఫరూక్‌కు సంపూర్ణ మద్దతు

**విశాలాంధ్ర - నంద్యాల:** ఐదేళ్లుగా అధికారంలో ఉండి ఒక్కరోజు కూడా ఎస్సీ వర్గీకరణ విషయం మాట్లాడకుండా, 30 దళిత పథకాలను రద్దు చేసిన సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా, ఎస్సీ వర్గీకరణ చేస్తామని ప్రధానమంత్రి లక్షల మంది మాదిగల మధ్యలో మాటిచ్చిన నేపథ్యంలో ఆ కూటమిలో భాగమైన తెలుగుదేశం, జనసేన అభ్యర్థులను గెలుపొందడానికి సంపూర్ణ మద్దతు ఇస్తానని మందకృష్ణ మాదిగ తెలిపారు. ఈ నేపథ్యంలో నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ కు తమ సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు వారు తెలిపారు.

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు,ఆదివారం 31, మార్చి 2024

## దాహార్తిని తీర్చాలంటూ..సీఎం బస్సు యాత్రను అడ్డుకున్న మహిళలు

**విశాలాంధ్ర-తుగ్గలి:** తాగడానికి నీరు లేక తమకాలనిలో నీరురాక గ్రామస్తులు చాలా ఇబ్బందులు పడుతున్నా పట్టించుకొనే నాధుడే కరువయ్యారని ముఖ్యమంత్రి తో తమ గోడును గ్రామస్తులు విన్నవించుకున్నారు.శనివారం మేము సిద్ధం కార్యక్రమంలో భాగంగా తుగ్గలిలో ముఖాముఖీ కార్యక్రమాన్ని ముగించుకొని తుగ్గలి నుండి గుత్తి కి బయలుదేరారు. మార్గమద్యం జొన్నగిరి కి చేరుకోగానే మహిళలు ముఖ్యమంత్రి జగన్ కాన్వాయ్ ను అడ్డుకున్నారు.మహిళలను చూడగానే జగన్ కాన్వాయ్ ను దిగి వారితో మాట్లాడగా మహిళలు మైలాడుతూ మండల పరిధిలోని జొన్నగిరిలో చాలా రోజులనుండి త్రాగడానికి నీరులేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పంచాయితీ కార్యదర్శికి విన్నవించినా ఫలితం లేకపోయిందని ముఖ్యమంత్రి సమక్షంలో తమ ఆవేదనను వ్యక్తం చేసారు.ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి దత్తత తీసుకున్న గ్రామమయినప్పటికి గ్రామానికి నీరందించ లేకపోయారని మండిపడ్డారు.అసలే వేసవికాలం అందులో గ్రామంలో నీటి ఎద్దడి ఎక్కువయ్యిందని ఇందుకు పరిస్కారం చూపాలన్నారు. మగ్రామ చెరువులో నీరు ఉంటేనే త్రాగడానికి నీరుంటాయని లేకుంటే నీటి కరువు ఏర్పడుతుందని తెలిపారు. దీనికి ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి త్వరలోనే మీకు శాశ్విత నీటి పరిస్కారం చూపుతానని హామీ ఇవ్వడంతో మహిళలు వెనితిరిగి పోయారు. దీంతో ముఖ్యమంత్రి కాన్వాయ్ ముందుకు సాగింది.

## నగరంలో పేదలకు నివాసస్థలాలు ఇవ్వాలి- సీపీఐ నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డి

**విశాలాంధ్ర బ్యూరో-కర్నూలు :** నగరంలోని 52 వార్డులలో సొంత ఇంటి స్థలం లేనటువంటి పేదలకు నివాసస్థలాలు ఇవ్వాలని సీపీఐ నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డి అధికారులను డిమాండ్ చేశారు. శనివారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలియచేశారు. ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి పి.రామకృష్ణరెడ్డి హాజరై మాట్లాడుతూ కర్నూలు నగరంలోని 52 వార్డులలో వేలాదిమంది ఇంటి స్థలం లేనటువంటి నిరుపేదలు బాడుగ ఇండ్లలో నివాసం ఉంటూ హమాలీ పని ఆటో కార్మికుల పని అపార్ట్మెంట్ల దగ్గర వాచ్‌మెన్‌గా, గౌండ పని చేస్తూ నగరంలోని నిరుపేదలు జీవనం సాగిస్తున్నారన్నారు. వారికి వచ్చే రోజువారి కూలీలలో ఇంటి అద్దెలు కట్టుకుంటూ పిల్లల చదువులు చదివించుకుంటూ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం పెంచుతున్న నిత్యవసర వస్తువులు కొనుగోలు చేస్తూ కుటుంబాలను పోషించుకుంటున్నారన్నారు. కర్నూలు నగరంలో 2009 నుండి ఇప్పటిదాకా ఒక్క ప్రభుత్వ గృహం కూడా పేదలకు ఇవ్వలేదన్నారు. 2009లో ఉమ్మడి రాష్ట్రంలో కిరణ్ కుమార్ రెడ్డి సీఎంగా ఉన్న సందర్భంగా జగన్నాథ్ గట్టు నందు కర్నూలు నిరుపేదల కొరకు 8,400 ఇండ్లు నిర్మాణం చేసి నిర్మాణం జరుగుతున్న సందర్భంలో రాష్ట్ర విడిపోవడంతో కడుతున్న ఇండ్ల నిర్మాణం మధ్యలోనే ఆగిపోవడం జరిగిందన్నారు. అంతలోనే 2019లో జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి చంద్రబాబునాయుడు సీఎం అయ్యాడు నిర్మాణం చేసిన ఇండ్లను వదిలేసి ఆయన టిడ్కో గృహాల పేరుతో కర్నూలు నగరంలోని పేదల నుండి డబ్బులు వసూలు చేసి డీడీలు కట్టించుకుని 10,400 ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందన్నారు. నిర్మాణం పూర్తి కావడానికి ఐదు సంవత్సరాలు అవుతున్న నిర్మాణం పూర్తి కాకపోవడంతో 2019లో టీడీపీ అధికారం కోల్పోయి జగన్మోహన్ రెడ్డి సీఎం అయ్యాడన్నారు. 2009లో కట్టిన ఇండ్ల గురించి గానీ 2019లో కట్టిన ఇండ్ల గురించి గాని ఏ మాత్రం పట్టించుకోకుండా 2019 సంవత్సరం లో అధికారం చేపట్టిన జగన్మోహన్‌రెడ్డి కర్నూలు నగరానికి 20 కిలో మీటర్ల దూరంలో పసువల. రుద్రవరం గ్రామం వద్ద కేటాయించారన్నారు. సీపీఐ చేస్తున్న ఇంటి స్థలాల భూ పోరాటంలో భాగంగా కర్నూలు నగరానికి నిరుపేదలందరూ కూడా సీపీఐ చేసిన ఇంటి స్థలాల భూ పోరాట లో పేదలు వేసుకున్న సెంటు స్థలంకి పట్టాలు ఇవ్వాలని కర్నూలు నగరానికి ఇరువైపులా ప్రభుత్వ స్థలాలు వందల ఎకరాలు ఉండినప్పటికీ ఆస్థలాలను ప్రైవేటు వ్యక్తులు అధికార పార్టీ నాయకులు రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జాలు చేసి దర్జాగా వ్యాపారాలు చేస్తున్న టీవీ-9 కాలనీ చుట్టుపక్కల కదాంబరి టౌన్షిప్ ముందర రోడ్డుకు ఇరువైపులా స్థలాలనుకబ్జాలు చేసి ఫ్లాట్లు వేసిఅమ్ముతున్నప్పటికీ ప్రభుత్వ అధికారులు, అధికారులు స్పందించడం లేదన్నారు. పేదలు సెంటు స్థలంలో కొట్టం వేసుకుంటే ప్రభుత్వ అధికారులు మరి ఎందుకు పేదలపై ఇంతవివక్ష చూపుతున్నారని ప్రశ్నించారు. పేదలు ప్రభుత్వ స్థలాలలో ఇల్లు కట్టుకోవడానికి అర్హత లేదా అని సీపీఐ రాష్ట్ర ప్రభుత్వాన్ని అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. పేదలు వేసుకున్న స్థలాలలో పట్టాలు ఇచ్చి వారిని ఆదుకోవాలనిఈసందర్భంగా వారు ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేశారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్‌కు లబ్దిదారులకు సంబంధించిన ఆధార్ కార్డులతో వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో సీపీఐ నగర సహాయ కార్యదర్శి మహేష్ ,నగర కార్యవర్గ సభ్యులు నాగరాజు,అన్వర్, సోమన్న,ఆమినాబి,కుమార్, శాఖాకార్యదర్శులు ఖాజా మున్ని, కుమార్‌రాజా,సులోచనమ్మ,కళావతి,రామచంద్ర, మహబూబ్, రసూల్,లబ్ధిదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శేషప్ప సేవలు మరువలేనివి అభినందనీయం

**విశాలాంధ్ర-జిల్లా పరిషత్తు :** శేషప్ప సేవలు మరువలేనివని అభినందనీయమని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి జి నాసారెడ్డి పేర్కొన్నారు. శనివారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో కర్నూలు జిల్లా పరిషత్తులోని సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ పొందారు. ఈసందర్భంగా ఆయన అభినందన సన్మానసభ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిదిగా జెడ్పి సీఈవో నాసర్‌రెడ్డి, డిప్యూటీ సీఈవో వెంకట సుబ్బారెడ్డి, పీఆర్ ఈఈ రామకృష్ణారెడ్డి, పీఆర్ డి మహేశ్వర్ రెడ్డి,డీఎల్డీవో మాధవిలత పాల్గొన్నారు. ఈసందర్భంగా సీఈవో నాసారెడ్డి మాట్లాడుతూ బీపీ శేషప్ప 43 ఏళ్ల విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసి అందరి మన్ననలు పొందారన్నారు. శేషప్ప తెలిసింది చేస్తానని తెలియంది తెలుసుకొని చేయడానికి కృషి చేస్తారన్నారు. ఈలక్షణం శేషప్పకు ఉండటం గొప్ప విషయమని అభివర్ణించారు. శేషప్ప శేషజీవితం సుఖసంతోషాలు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆభగవంతున్ని ప్రార్థించారు. డిప్యూటీ సీవో వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ శేషప్ప తన కుటుంబాన్ని, ఉద్యోగాన్ని తనదైన శైలిలో వర్తించారని కొనియాడారు. శేషప్ప మాట్లాడుతూ తాను పది వరకు మాత్రమేచదువుకున్నానని, విధినిర్వహణలో వంతు బాధ్యత ఉంచాలని పేర్కొన్నారు. తాను పొందిన వేతనానికి మన సేవలో చాలాతక్కువగా ఉన్నాయని చెప్పుకొచ్చారు. బిపి శేషప్పను సిబ్బంది, కుటుంబ సభ్యులు బంధుమిత్రులు, తోటి ఉద్యోగులు ఘనంగా సత్కరించి సన్మానించారు. జడ్పీ చైర్మన్ సీసీ అశ్వినికుమార్, ఏవో మురళిరెడ్డి, తిరుమలేష్‌రెడ్డి ఇబ్బంది కుటుంబ సభ్యులు అభిమానూలు పాల్గొన్నారు.

## వైసీపీ పథకాలన్నీ కరిగిపోయే బొంబాయి మిఠాయి లాంటివే..!

**విశాలాంధ్ర-చిప్పగిరి:** ఆంధ్ర రాష్ట్రంలో వైసీపీ ప్రవేశపెట్టిన పథకాలన్నీ కరిగిపోయే బొంబాయి మిఠాయి లాంటివేనని ఆలూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చిప్పగిరి లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం మండల కేంద్రమైన చిప్పగిరిలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గంలోని ఆయా గ్రామాలలో మంచినీటి సమస్యతో గ్రామాల ప్రజలుతీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ ఏమాత్రం పట్టించుకోకుండా పాలకుల సౌలభ్యం కోసమే పాకులాడుతున్నారు తప్ప ప్రజల సమస్యలు పట్టవని ఏ మొఖం పెట్టుకొని వైసీపీ నాయకులు నియోజకవర్గ ప్రజలను ఓట్లు అడుగుతారని ఆయన ప్రశ్నించారు.ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్లకు రావాల్సిన నిధులు రానీయకుండా ఆయా సామాజిక వర్గాలను 30 ఏళ్ల వెనక్కి తీసుకు వెళ్లిన ఘనత సీఎం వైయస్ జగన్‌రెడ్డికే చెందుతుందన్నారు.

ఆలూరు నియోజకవర్గంను అభివృద్ధి చేసి ఉంటే ధైర్యముగా ముందుకు వచ్చి ప్రజా వేదిక పెట్టాలని నియోజకవర్గాన్ని ఏ పార్టీ అభివృద్ధి చేసిందో అని ప్రజలే చెబుతారన్నారు. ఆలూరు నియోజకవర్గంలో ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీని ఆదరించి విజ్ఞానులు , విద్యావంతులు, ప్రజాస్వామ్యవాదులు ఆలోచించి అభివృద్ధి చేసే పార్టీలను ఎన్నుకోవాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దేగల హాల్ మంజునాథ్, కరెంటు గోవిందు, శ్రీరాములు, స్వామి దాస్, వీరాంజనేయులు, రాజు, కేసరి పులికొండ , శివ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు

**విశాలాంధ్ర-కోసిగి:** పార్టీలకతీతంగా జగనన్న ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అందుతున్నాయని వైసీపీ మండల ఇన్చార్జ్ మురళీమోహన్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని అగసనూరు గ్రామంలో మంత్రాలయం వైసీపీ ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఇంటికి తిరుగుతూ రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చిన సంక్షేమ పథకాలను అడిగి తెలుసుకున్నారు. రాబోయే రోజుల్లో మీ అమూల్యమైన రెండు ఓట్లను ఒక ఓటు ఎమ్మెల్యే బాలనాగిరెడ్డికి మరో ఓటు ఎంపీ అభ్యర్థి అయిన బి వై రామయ్యకు వేయాలనీ అభ్యర్థించారు. అన్ని వర్గాల ప్రజలను దృష్టిలో ఉంచుకొని వైసీపీ ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాల తో పాటు నవరత్నాలు అందివ్వడం జరిగిందన్నారు. వైసీపీ ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమన్నారు. గ్రామాల్లో ఉన్న సమస్యలను తెలుసుకొని ఎన్నికల అనంతరం వాటన్నింటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వైసీపీ మండల కన్వీనర్ బెట్టన్నగౌడ్, ఎంకే నగేష్, ఆకాష్‌రెడ్డి, హనుమప్ప నాగేంద్ర, నాగరాజులు పాల్గొన్నారు.

## టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

**విశాలాంధ్ర- కల్లూరు:** తెలుగుదేశం పార్టీ తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని గౌరు చరిత అన్నారు. ఈ మేరకు శనివారం అర్బన్ 41వ వార్డ్ మేదరా కాలని, ఎన్టీఆర్ నగర్‌లలో ఎన్నికల ప్రచారంలో భాగంగా "బాబు సూపర్ 6 డోర్ టు డోర్" కార్యక్రమంలో కాలనీలో ఇంటింటికి తిరిగి సమస్యలు తెలుసుకుంటూ, చంద్రబాబు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తు, వచ్చే ఎన్నికల్లో రెండు ఓట్లు సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతున్న పాణ్యం నియోజకవర్గ యువ నాయకుడు గౌరు జనార్ధన్ రెడ్డి.కార్యక్రమంలో నంద్యాల పార్లమెంటు మహిళ అధ్యక్షురాలు పార్వతమ్మ, 41 వార్డ్ ఇంచార్జి నాగేశ్వరరావు,వార్డ్ క్లస్టర్ ఇంచార్జి నాయకులు జనార్ధన్ ఆచారి, వార్డ్ నాయకులు గాంధీ, కళ్ల రాముడు, పెద్ద మాధవ స్వామి, సోమన్న,రాయలసీమ విద్యార్థి విభాగం జేఏసీ అధ్యక్షులు శ్రీరాములు,పీజీ వెంకటేశ్,తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర సాయుధ బలగాలతో పోలీసుల కవాతు

**విశాలాంధ్ర -జిల్లా పరిషత్తు :** ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా కేంద్ర సాయుధ బలగాలతో కలిసి కర్నూలు జిల్లాలోని పలు ప్రాంతాలలో పోలీసులు కవాతు నిర్వహించారని జిల్లా ఎస్పీ జి.కృష్ణ కాంత్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్నందున కేంద్ర సాయుధ బలగాలతో కలిసి జిల్లా పోలీసులు ప్రజల భద్రతకు భరోసా కల్పించేందుకు, ఎటువంటి అల్లర్లు జరగకుండా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా, శాంతి భద్రతలను కాపాడడానికి కేంద్ర సాయుధ బలగాల పోలీసులతో కవాతు నిర్వహించారన్నారు.ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ గారు విజ్ఞప్తి చేశారు. ఎన్నికలో ప్రజలు ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకునేలా దానికి జిల్లా పోలీసు యంత్రాంగం సహకారం ఎల్లవేళలా ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు. శనివారం జిల్లాలోని కర్నూలు, ఆదోని, ఎమ్మిగనూరు సబ్ డివిజన్‌లోని పలుప్రాంతాల్లో కేంద్రసాయిధ బలగాలైన సశస్త్ర సీమాథల్ సిబ్బందితో కలిసి పోలీసులు కవాతు నిర్వహించారు.

## కర్నూలులో క్రీడలు ప్రోత్సహిస్తోంది టీజీ కుటుంబమే

**విశాలాంధ్ర బ్యూరో -కర్నూలు :** రాజకీయాలతో సంబంధం లేకుండా దశాబ్దాలుగా క్రీడలను తాము ప్రోత్సహిస్తున్నామని కర్నూలు నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ అభ్యర్థి టి.జి భరత్ చెప్పారు. నగరంలోని మౌర్య ఇన్‌లోని ఆయన కార్యాలయంలో కర్నూలు జిల్లా క్రీడా సంఘాల ప్రతినిధులతో ఆయన సమావేశం నిర్వహించారు. నగరంలో క్రీడలకు తాము ఎక్కువ ప్రాధాన్యత ఇస్తామన్నారు. తనతండ్రి టి.జి వెంకటేష్ రాజకీయాల్లోకి రాకముందు నుండే క్రీడలకు సహకారం అందిస్తూ వచ్చారన్నారు. రాజకీయ రంగప్రవేశం చేసిన తర్వాత తమ టిజివి సంస్థలతో పాటు ప్రభుత్వ పరంగా క్రీడారంగం అభి వృద్ధి, క్రీడాకారులకు చేయూతనిచ్చేందుకు పెద్దపీట వేశారని తెలిపారు. ఇప్పుడున్న నాయకులు చేసింది గోరంతయితే చెప్పుకునేది కొండతగా ఉంద న్నారు. ప్ర ఒక్కరూ ఈఎన్నికల్లో మంచి చేసే తమకు మద్దతు ఇవ్వాలని టి.జి భరత్ వారిని కోరారు. ఓట్ల కోసం నెల రోజులుగా ప్రజలతో తిరుగుతున్న నాయకులను నమ్మొద్దన్నారు. 40ఏళ్లుగా కర్నూల్లోనే ఉంటూ నిత్యం ప్రజా సేవలోనే ఉంటున్నట్లు భరత్ పేర్కొన్నారు. క్రీడాకారులను కలిసి ఓట్ల కోసం రాజకీయాలు చేసే స్వార్థపరులకు మద్దతు ఇవ్వొద్దన్నారు. ఎలాంటి సహాయం కావాలన్నా ముందుండి అండగా ఉంటున్న తమను ప్రోత్సహిస్తే పెద్ద ఎత్తున ప్రోత్సహించేందుకు అవకాశం ఉంటుందన్నారు.పలు క్రీడా సంఘల అసోసియేషన్ ప్రతినిధులు హాజరై టీజీ భరత్ కు మద్దతు పలికారు.

## వైసీపీకి కోడుమూరు కంచుకోట - కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి

**విశాలాంధ్ర-కోడుమూరు:** శుక్రవారం కోడుమూరులో జరిగిన సీఎం జగన్ బస్సు యాత్ర కార్యక్రమం విజయవంతం తోనే కోడుమూరు వైసీపీకి కంచుకోట అని నిరూపితమైందని కూడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం సాయంత్రం పట్టణంలోని స్థానిక కోట్ల హర్ష కార్యాలయంలో కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి,కోడుమూరు అసెంబ్లీ అభ్యర్థి ఆదిమూలపు సతీష్‌లు వైసిపి శ్రేణులతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి వైసీపీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి మేమంతా సిద్ధం కార్యక్రమంలో భాగంగా జిల్లాలో పర్యటిస్తూ శుక్రవారం కోడుమూరు లో నిర్వహించిన బస్సు యాత్ర విజయవంతమైయ్యిందని చెప్పారు.గడిచిన ఐదేళ్ల వైసీపీ పాలనలో సంక్షేమ పథకాలు ద్వారా ప్రజలు లబ్ధి పొంది సంతో షంతో ఉన్నారని, అందుకే సీఎం జగన్ రోడ్ షోకు అభిమానంతో మహిళలు ప్రజలుపెద్దఎత్తున హాజరయ్యారన్నారు. మళ్లీ రెండో సారి వైయస్.జగన్మోహన్‌రెడ్డి సీఎం కావడం ఖాయ మన్నారు.బస్సు యాత్రకు తరలి వస్తున్న జన సందోహమే ఇందుకు నిదర్శనమన్నారు. ప్రధానంగా నియోజకవర్గంలో తాగు నీటి సాగునీటి సమస్యల పరిష్కారానికి సీఎం జగన్ విముఖత వ్యక్తపరిచా రని వారు తెలియజేశారు.సీఎం జగన్ బస్సు యాత్ర రోడ్‌షో సక్సెస్ చేసినందుకు ప్రజలు, మహిళలు, వృద్దులు, వైసీపీనాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతి నిధులు, జగన్ అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు.

## వేదావతి సాగునీటి ప్రాజెక్టు నిర్మాణమే నాఆశయం- టీడీపీ అభ్యర్థి వీరభద్ర గౌడ్

**విశాలాంధ్ర-హెరాళగుంద :** వేదవతి సాగునీటి ప్రాజెక్టు నిర్మాణమే తనఆశయమని ఆలూరు తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ అభ్యర్థి బి.వీరభద్రగౌడ్ పేర్కొన్నారు. శనివారం ఎల్లార్తి షేక్షావలి, శేషావలిలకు ప్రత్యేక ఫాతిహాలు, తన స్వగ్రామమైన బొమ్మ గుండనహళ్లిలో రామమ్మదేవికి ప్రత్యేక పూజలు, హెరాలగుందలో సిద్దేశ్వరస్వామి, సాయిబన్న దర్గ, వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి పూజలు చేశారు. రైస్ మిల్ ఆవరణంలో సీనియర్ టీడీపీనాయకుడు ఇ.గోవిందగౌడ్ అధ్యక్షతనలో టీడీపీ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వీరభద్రగౌడ్ మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గం పూర్తిగా వెనకబడిపోయిందని అందు కోసం టీడీపీ హాయంలో ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు వేదవతి ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తే వైఎస్ జగన్ పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. వేదావతి ప్రాజెక్టు నిర్మిస్తే నియోజకవర్గం సస్యశ్యామలం కావడమే కాక ప్రజలు సుఖసంతోషాలతో ఉంటారన్నారు. నగరడోణ రిజర్వాయర్ పనులు అలాగే నిలిచిపోయాయనీ, హంద్రీ-నీవా కాలువకు నీరు ఇవ్వలేని స్థితిలో జగన్ ప్రభుత్వం ఉన్నదని విమర్శించారు. సంక్షేమ పథకాల ప్రవేశ పెట్టి జగన్ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని దుయ్యబడ్డారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు వస్తే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని తనకు ఎమ్మెల్యే అభ్యర్థి టికెట్ ఇవ్వడం పట్ల చంద్రబాబు నాయుడుకి టీడీపీ జాతీయ కార్యదర్శి లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.టీడీపీ, బిజెపి, జనసేన కూటమితో టీడీపీ ప్రభుత్వం ఏర్పడడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. మండల వాసిగా టికెట్ వచ్చిందని టీడీపీ కార్యకర్తలు నాయకులు బిజెపి జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి కట్టుగా పనిచేసే భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అన్ని మండలాల నుండి ఎమ్మెల్యేలుగా గెలిచారని అయితే హెరాళగుంద మండలం నుండి ఏ ఒక్కరూ ఎమ్మెల్యే కాలేకపోయారని బాబు చక్కటి అవకాశం ఇచ్చారని అందువల్ల ప్రజలు తనకు ఓట్లు వేసి అసెంబ్లీకి పంపించాలని కోరారు.

## ఆలూరు టీడీపీ అభ్యర్థి ఎంపికపై అసంతృప్తి - పార్టీ శ్రేణులు రాజీనామా

**విశాలాంధ్ర -చిప్పగిరి:** ఆలూరు నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ అభ్యర్థి ఎంపికపై అసంతృప్తితో తెలుగుదేశం పార్టీ నాయకులు రాజీనామా బాట పట్టిన సంఘటన నియోజకవర్గ పరిధిలోని హొలహర్వి మండలంలో చోటు చేసుకుంది. నాలుగో జాబితాలో భాగంగా ఆలూరు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థిగా వీరభద్రగౌడ్‌ను పార్టీ అధిష్టానం ప్రకటించిన విషయం తెలిసినదే. దీంతో ఆపార్టీ నాయకులు ముక్కుమ్మడిగా రాజీనామాలు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గంలో 25 ఏళ్లుగా కష్టపడి పని చేసే వారికి టికెట్లు కేటాయించకపోవడం వల్లనే పార్టీ ఓడిపోతూ వస్తుందని పార్టీ నాయకులు అభిప్రాయం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో పార్టీ బలోపేతం కోసం మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ ఎన్నో కష్టాలు ఎదుర్కొని పార్టీ కార్యకర్తలకు అండదండలుగా నిలుస్తూ ఈనియోజకవర్గంలో పార్టీ జెండా ఎగరవేయాలని ఎంతో శ్రమించి కష్టకాలంలో కూడా పార్టీ కార్యకర్తలకు అండగా నిలబడి పార్టీ బలోపేతానికి కృషి చేసిందన్నారు. అయితే పార్టీ అధిష్టానం మాత్రం స్థానికసంస్థ ఎన్నికల్లో ఓటుహక్కు వినియోగించ కుండా ఇంటికి పరిమితమైన నాయకులకు ఎమ్మెల్యే టికెట్లు అప్పగించడంతో పార్టీ నాయకుల మనోభావాలు దెబ్బతీయడం జరిగిందని, పార్టీకి చెందిన వివిధ హోదాల్లో ఉన్న 30 మంది పార్టీ నాయకులు రాజీనామాలు చేయడం జరుగుతుందన్నారు.

## టైర్ పగిలి బోల్తా పడ్డ ఆటో- నలుగురు పరిస్థితి విషయం

**విశాలాంధ్ర-ఆలూరు:** చిప్పగిరి నుంచి హుళేబీడుకు వస్తున్న బొలెరో ట్రాలీ ఆటో టైరు పగిలి హత్తిబెళగల్ గ్రామ సమీపం వద్ద బోల్తా పడింది. ఈ ప్రమాదంలో నలుగురు పరిస్థితి విషయం, 30 మంది గాయాలపాలైన ఘటన శనివారం చోటు చేసుకుంది. గాయాలైన బాధితులు పోలీసులకు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. చిప్పగిరిలో మిరప పంట పనులు ముగించుకొని తిరిగి స్వగ్రామమైన హుళేబీడు గ్రామానికి 40 మంది బొలెరో ట్రాలీ ఆటోలో వస్తున్నామని తెలిపారు. హత్తిబెళగల్ గ్రామ సమీపంలో బొలెరో ట్రాలీ ఆటో టైరు పగలడంతో వాహనం అదుపు తప్పి ఒక పక్కకు పడిపోయింది. ఈ ప్రమాదంలో నలుగురు పరిస్థితి విషయంగా ఉంది. మరో 30 మందికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు ఆలూరు ఏరియా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. 30 మందికి వైద్యులు చికిత్సలు అందించారు. ఇందులో నలుగురు ఆదోని రెఫర్ చేశారు. గాయాలపాలైన వారిలో పక్కిరమ్మ, లాల్బీ, మాబీ, ఖాజాబీ, వీరమ్మ, మోనాబీ, శారదమ్మ, రంజానీబీతో పాటు మరి కొంతమందికి గాయాలయ్యాయి. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## వైభవం గోరంట్ల శ్రీలక్ష్మీమాధవుడి రథోత్సవం

**విశాలాంధ్ర -కోడుమూరు :** జిల్లాలో ఎంతో ప్రసిద్ధిగాంచిన గోరంట్ల శ్రీలక్ష్మీ మాధవుడి రథోత్సవ వేడుకలు భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. కోడుమూరు మండలంలోని గోరంట్ల గ్రామంలో వెలసిన శ్రీదేవి భూదేవి సహిత శ్రీలక్ష్మీ మాధవస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగాశనివారం రథోత్సవ కార్యక్రమం భక్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఉదయం ఆలయ అర్చకులు రాధా కృష్ణచార్యుల ఆధ్వర్యంలో స్వామి అమ్మవార్లకు ఆగమ శాస్త్రక్తంగా ప్రత్యేక పూజ లు నిర్వహించారు. సాయంత్రం రథోత్సవాన్ని ప్రత్యేక పూజలంకరణలతో అలంకరించి, నిర్వహించి స్వామి అమ్మవార్లను వేయించింపజేశారు. అనంతరం మహా మంగళ హారతులిచ్చి రథాన్ని భక్తుల గోవిందా..గోవింద నామస్మరణల మధ్య రథోత్సవం ఎంత వైభవంగా నిర్వహించారు. రథోత్సవాన్ని తొలగించేందుకు జిల్లా నలుమూలలనుంచి కాకుండా తెలంగాణ కర్ణాటక రాష్ట్రాల నుంచి భక్తులు వేలాది గా తరలివచ్చి స్వామి అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. రథోత్సవ వేడుకలను పురస్కరించుకొని కోడుమూరు సీఐమన్సురుద్దీన్ ఆధ్వ ర్యంలో ఎస్సై బాల నరసింహులు పోలీస్ సిబ్బందితో గట్టి పోలీస్ బందోబస్తు చేపట్టారు.కూడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి స్వామిని దర్శించుకొని రథోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యులు ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలి

**విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు:** ఆర్యవైశ్యులు అటు ఆర్థికంగా, రాజకీయపరంగా ఉన్నత స్థాయికి ఎదగాలని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు.శనివారం ఎమ్మిగనూరు పట్టణంలోని వాసవి కళ్యాణ మండపంలో కర్నూలు జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ ఆర్యవైశ్యులు తమ కుల వృత్తి అయినటువంటి వ్యాపార రంగాన్ని ఎట్టి పరిస్థితులను వదులుకోకూడదన్నారు. ప్రస్తుతం వ్యాపారంగ పరిస్థితి బాగా లేనప్పటికీ తాము ఏ రంగాల్లో అయితే రాణించగలము, అన్నది గుర్తించి అందులో పెట్టుబడులు పెట్టగలిగితే భవిష్యత్తులో వృద్ధిలోనికి రావడానికి అవకాశం ఉంటుందని అన్నారు. రాజకీయాలకు అతీతంగా ఆర్యవైశ్యుల కోసం కృషి చేసే వారిని ఏ పార్టీలో ఉన్నా వారి అభ్యున్నతికి కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. వ్యాపార రంగంలో నిలదొక్కుకున్న తర్వాతనే రాజకీయాల గురించి ఆలోచించాలని, లేకపోతే రెండిట్లోనూ విఫలమై నష్టపోయే అవకాశం ఉందని టీజీ వెంకటేష్ వివరించారు. జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షునిగా దేవకి జనార్ధన్ ఆధ్వర్యంలో కార్యవర్గ సభ్యులందరూ ప్రమాణ స్వీకారం చేశారు. ఆర్యవైశ్య ప్రముఖులు జయంతి వెంకటేశ్వర్లు, విట్టా రమేష్‌లు పాల్గొన్నారు.

## తేలిన ఇనుప చువ్వలు ఇబ్బందుల్లో ప్రజలు

**విశాలాంధ్ర-హెరాళగుంద :** బీసీ కాలనీలోని కల్వర్టు పనులు నాసీరకంగా చేయడంతో ఇనుప చువ్వలూ తేలి రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని ప్రజలు ఆరోపించారు. రాత్రి వేళల్లో ఇనుము చువ్వలు కాళ్లకు తగిలి రక్తగాయాలు అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఒక్కొక్కసారి వాహనాలు కిందవడ్డ సంఘటన కూడా ఉన్నాయని ప్రజలు వాపోయారు. ఇనుపచూవ్వలు తేలి ఏళ్లు గడుస్తున్నప్పటికీ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు రాపోయారు సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని కొత్త కల్వర్టును నిర్మించాలని ప్రజలు డిమాండ్ చేశారు.

## 7న వ్యాసరచన పోటీలు

**విశాలాంధ్ర- కర్నూలు సిటీ :** ఏప్రిల్ 7న జాతీయ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూల్ మెల్విన్ జోన్స్, హిందుస్థాన్ ఈవేస్ట్ మేనేజ్మెంట్, వాచ్ ఇండియా ఫౌండేషన్ ,నైస్ యూత్ ఫర్ కల్చర్ అండ్ ఎడ్యుకేషన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణ, రీసైకిలింగ్ ద్వారా పునర్వినియోగంపై యువతకు అవ గాహన కల్పించాలనే ఉద్దేశంతో 'ఎలక్ట్రానిక్ వ్యర్థాల రీసైక్లింగ్-పర్యావరణ పరిరక్షణ' అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహిస్తున్నట్లు లయన్స్ జిల్లా అడిషనల్ క్యాబినెట్ సెక్రటరీ, నైస్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. 12 నుంచి 18 ఏళ్ల లోపు జూనియర్స్ విభాగంలో ఈ పోటీలు 7న ఉదయం 11 గంటలకు ప్రారంభమవుతాయని ప్రథమ బహుమతిగా రూ 5వేలు, ద్వితీయ బహుమతి రూ 800లు, తృతీయ బహుమతి రూ 500లుతో పాటు సర్టిఫికెట్, మెమొంటో అందజేయబడతా యన్నారు. ఆసక్తిగల వారు తమ పేర్లను 4వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు వెంకటరమణ కాలనీ నైస్ కంప్యూటర్స్ కార్యాలయంలో నమోదు చేసుకోవాలని తెలిపారు.

## వాలంటీర్ల పై చర్యలు తీసుకోవాలి



**విశాలాంధ్ర-పత్తికొండ:** మండలంలోని పందికోన గ్రామానికి చెందిన ముగ్గురు వాలంటీర్లపై చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ కడవల సుధాకర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పందికోనకి చెందిన ముగ్గురు వాలంటీర్లు బుల్లేని పాండు, వై.శివకుమార్, కారం రామచంద్రలు ఎమ్మిగనూరులో ఈనెల 29న జరిగిన సిద్ధం సభకు వెళ్లడం జరిగిందన్నారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించిన వాలంటీర్లను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో టీడీపీ నాయకులు చెన్నమనాయుడు, వెంకటప్ప నాయుడు, రంగన్న, నాగరాజు, బాలరాజు, కేశవయ్య, రామాంజనేయులు లు పాల్గొన్నారు.

## పాలిసెట్‌కు ఉచిత శిక్షణ

**విశాలాంధ్ర -కర్నూలు సిటీ :** పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సుతో ప్రవేశానికి ఏప్రిల్ 27 న జరిగే పాలెసెట్ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు ఎస్‌జీపీఆర్ గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి.ఎస్.ఎస్.ఎన్. ప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎస్.జీపి.ఆర్ గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల బి.తాండ్రపాడులో ఏప్రిల్ 1 నుంచి 24 వ తేది వరకు ఉచితంగా పాలిసెట్ 2024 కు కోటింగ్, మెటిరియల్ కూడా ఉచితంగా ఇవ్వనున్నట్లు ప్రిన్సిపల్ పేర్కొన్నారు. వివరాలకు 94924 03015 ఫోన్ నెంబర్‌కు సంప్రదించాలని సూచించారు.